
# ప్రభాత ఉదయం

తెలుగు దినపత్రిక

సంపుటి: 2 | సంచిక: 219 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 16 నవంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

## కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకు రంగం సిద్ధం

### ఏడాది పాలనపై ఫోకస్ పెట్టేలా కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకుంటున్న క్రమంలో విజయోత్సవాలు ఘనంగా నిర్వహించబోతున్నారు. ఏడాలిలో ప్రభుత్వం సాధించిన విజయాలు, చేపట్టిన కార్యక్రమాలు తదితరాలను ఫోకస్ చేస్తూ కార్యక్రమాలను రూపొందిస్తున్నారు. డిసెంబర్ 7వ తేదీకి రేవంత్ సర్కారు ఏర్పడి ఏడాది కావొస్తున్న నేపథ్యంలో.. ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణంలో ప్రజా పాలన విజయోత్సవాలు నిర్వహించాలని నిర్ణయించింది ప్రభుత్వం. ఈమేరకు

..మిగతా 2లో

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

### కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంగా తెలంగాణ రాష్ట్రం

- కెసిఆర్ బాటలోనే సిఎం రేవంత్ రెడ్డి
- తిట్ల పురాణంతో తెలంగాణ పరువు తీస్తున్నారు
- పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- చర్చల వ్యవహారం..కలెక్టర్‌పై దాడి వరకు వెళ్లింది
- మూసీ ప్రక్షాళనకు వ్యతిరేకం కాదు...
- పేదల ఇళ్లు కూల్చివేతకే తాము వ్యతిరేకం
- మూసీ పరివాహక ఇళ్లల్లో నేడు బిజెపి నేతల నిద్ర
- రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారు
- శిల్పకళావేదికలో 21 నుంచి 24 వరకు లోక్ మంథన్
- మీడియా సమావేశంలో బిజెపి నేత, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): మాజీ సిఎ కెసిఆర్ బాటలోనే.. రేవంత్‌రెడ్డి ప్రయాణిస్తున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ల డిఎన్ఎ ఒక్కటేనని.. రెండు పార్టీలు డ్రామాలు ఆడుతున్నాయని మండిపడ్డారు. మాటలు, విమర్శలతో రాజకీయాలు చేస్తున్న కాంగ్రెస్, బిఆర్ఎస్ లతో తెలంగాణకు ఒరిగిందేమి లేదని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ రాష్ట్రం ఏటిఎంగా మారిందని ఆరోపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరోసారి ఫైరయ్యారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే బస్తీ దావఖానాలు నడుస్తున్నాయని ఆయన చెప్పారు. శుక్రవారం మీడియాతో మాట్లాడిన ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఆలయాలపై దాడులు జరుగుతుంటే.. ప్రభుత్వం, పోలీసులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. చర్చల ద్వారా పరిష్కరించాల్సిన వ్యవహారం.. కలెక్టర్ పై దాడి వరకు వెళ్లింది. సిఎం సొంత నియోజకవర్గంలో దాడి జరగడం, రైతుల అరెస్టులు.. అసలు ఏం జరుగుతుందని సర్కార్‌ను నిలదీశారు. రైతులకు బోనస్ ఇస్తామని..బోగస్ చేశారని మండిపడ్డారు. ఇచ్చిన హామీ మేరకు బోనస్ ఇచ్చే సత్తా ఈ సర్కార్ కు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీని నెరవేర్చడం లేదని విమర్శించారు. తెలంగాణలో అభివృద్ధి కుంటుపడిందని.. రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చే పరిస్థితి లేదన్నారు. మూసీ ప్రక్షాళనకు బిజెపి వ్యతిరేకం కాదని.. పేదల ఇండ్లు కూలగొట్టకుండానే ప్రక్షాళన చేయొచ్చని

..మిగతా 2లో




## ఆదివాసీ బిడ్డ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

### గిరిజనులకు అత్యున్నత గౌరవం ఇచ్చిన ఘనత మాదే

### పీఎం జన్‌మన్ యోజన పథకం ఘనత ముర్ముదే

### బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా నివాళి

### బిర్సాముండా పేరిట పోస్టల్ స్టాంపు ఆవిష్కరణ

### ఆదివాసీలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్న మోడీ

పట్నా, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఓ ఆదివాసీ మహిళకు తమ ప్రభుత్వం అత్యున్నత రాష్ట్రపతి పదవిని ఇచ్చి గౌరవించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆదివాసీ బిడ్డ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేయడం ఎన్డీఏ అదృష్టంగా భావిస్తున్నామని పేర్కొన్నారు. మొదట్లో ఆ పదవికి ఆమె పేరును ప్రతిపాదించగానే ముర్మును భారీ మెజారిటీతో గెలిపించాలని బిహార్ సీఎం నితీశ్ కుమార్ దేశం మొత్తానికి పిలుపునిచ్చారని ప్రధాని గుర్తుచేసుకున్నారు. పీఎం జన్‌మన్ యోజన పథకం ద్వారా పనుల ప్రారంభ ఘనత ద్రౌపదీ ముర్ముదే అని కొనియాడారు. ఆదివాసీల కష్టాలను తీర్చేందుకు ఈ పథకం ద్వారా రూ.24వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. బిహార్‌లో నిర్వహించిన సభలో ప్రధాని పాల్గొని ప్రసంగించారు. ఆదివాసీలు తమ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ధర్తీ అబా భగవాన్ బిర్సా ముండా 150వ జయంతి సందర్భంగా బీహార్‌లోని జాముయ్‌లో ప్రధాని మోడీ ఆయనకు నివాళులర్పించి, ఆయన పేరిట పోస్టల్ స్టాంపును విడుదల చేశారు. 6000 కోట్లకు పైగా విలువైన ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. గిరిజన సమాజాన్ని నిర్లక్ష్యం చేయడానికి గత ప్రభుత్వాలే కారణమని ప్రధాని మోడీ అన్నారు. గత ప్రభుత్వాల వల్ల గిరిజన సమాజం నిర్లక్ష్యానికి

..మిగతా 2లో

## త్వరలోనే బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

### కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీగా ఎమ్మెల్యేలు.. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ పార్టీలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల చేరికలు ఉంటాయని తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడించారు.బీఆర్ఎస్ పార్టీలోని అగ్ర నాయకులు, మాజీ మంత్రులు హరీశ్ రావు, కేటీఆర్ ఒకే పార్టీలో ఉండరని ఈ సందర్భంగా ఆయన జోస్యం చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఆయన మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి కేబినెట్ విస్తరణపై ఇప్పటికే సంప్రదింపులు పూర్తయ్యాయని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ రెడ్డికి మధ్య మంచి సన్నిహిత సంబంధాలున్నాయన్నారు. అయితే బీఆర్ఎస్‌లోని పలువురు కీలక నేతలు బీజేపీలోకి వెళ్తారని ఆయన పేర్కొన్నారు. ఇక శనివారం నుంచి తాను జిల్లాల పర్యటన చేస్తానని.. అందులోభాగంగా ప్రభుత్వ

..మిగతా 2లో





## వరి సాగులో తెలంగాణ అగ్రస్థానం

### 7411 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం

### మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): వరి సాగు ఉత్పత్తిలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. కోటీ 53లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడితో సన్న రకాలు 25నుంచి 40లక్షల ఎకరాలకు పెరిగిందని వివరించారు. తెలంగాణ ప్రభుత్వం సన్నాలకు బోనస్ ప్రకటించడమే అందుకు కారణమని అన్నారు. సంక్రాంతి నుంచి రేషన్‌తో సహా అన్ని హాస్టళ్లకు సన్న బియ్యం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దొడ్డు రకం వరి సాగు 41లక్షల నుంచి 21 లక్షల ఎకరాలకు పడిపోయిందని చెప్పారు. రాష్ట్ర అవసరాలే కాకుండా ఇతర దేశాలకు ఎగుమతి అయ్యే అవకాశం ఉందన్నారు. 7411ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారం కోల్పోయిన పార్టీ అధికారం కోసం రైతుల ఆత్మ స్థైర్యం దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. “అన్ని గ్రామ పంచాయితీల్లో కొనుగోలు కేంద్రాలు పెట్టం. వడ్లు

..మిగతా 2లో

## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

### కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేసి బీఆర్ఎస్ నాయకులనే జైల్లో వేశారు

### విలువైన భూములను వడ్డీపావుసేరులో గుంజుసుకునే ప్రభుత్వం

### లగచర్ల రైతన్నలతో కేటీఆర్ ములాఖత్



సంగారెడ్డి, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతుందని కావాలనే జైల్లో పెడుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. లగచర్లలో అధికారులపై దాడికి పాల్పడ్డ వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు కూడా ఉన్నారని కేటీఆర్ తెలిపారు. సంగారెడ్డి జైల్లో లగచర్ల రైతన్నలతో కేటీఆర్ శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. తమ భూములు తమకే ఉండాలని లగచర్ల రైతులు పోరాడుతున్నారు. మార్కెట్‌లో ఎకరం రూ. 70 లక్షల విలువ ఉన్న భూములను అడ్డికి పావుశేరుకు రియల్ ఎస్టేట్ కోసం కాంగ్రెస్

..మిగతా 2లో



## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

### బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో లగచర్లలో దాడులు

### ఉద్యోగులను భయభ్రాంతులకు గురిచేశారు

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆగ్రహం

భైంసా, నవంబర్ 15 (ప్రభాత ఉదయం): నిర్మల్ జిల్లా భైంసాలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతల కనుసైగల్లో వారి స్వార్థం కోసం నిస్వార్థంతో పనిచేసే ఉద్యోగులను భయభ్రాంతలకు గురిచేశారని మండిపడ్డారు. వారి ఫోన్లో ఏమాట్లాడారో చూసామని, భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు.. కలెక్టర్‌ను చంపాలని రెచ్చగొట్టారని ఆయన ఆరోపించారు. పింక్ కలర్ అసలు నాయకుల పాత్ర ఉందో దాన్నంతా ప్రభుత్వం ఎక్స్ రే తీసినట్ట అంతా బయకు తీస్తదని ఆయన అన్నారు. తప్పు చేసిన వారిని వదిలిపెట్టదని, గత ప్రభుత్వ నాయకుల్లా కాదు.. ప్రతి పేదవాడికి ఇళ్లు ఇవ్వాలనేది మా ప్రభుత్వ చిత్తశుద్ధి అని ఆయన అన్నారు.సగం కట్టి వదిలేసిన ఇండ్లపై రివ్యూ చేస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి తీరుతామన్నారు మంత్రి

..మిగతా 2లో

# కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒక్కటే

**మొదటి పేజీ తరువాయి...**
చెప్పారు. తెలంగాణ సమాజాన్ని అవమానించేలా రేవంత్‌రెడ్డి మాటలున్నాయని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చురకలు అంటించారు. పేద ప్రజలకు అన్యాయం చేయొద్దని అంటే బుల్డోజర్‌లతో తొక్కిస్తా అంటావా.. తొక్కించు మేము కూడా చూస్తామని సవాల్ విసిరారు. 'సిస్టం మీకు మాత్రమే ఉందా.. మాకు లేదా.. చట్టం లేదా' అని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నామని ఏది పడితే అది మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. రేవంత్ ఇలా మాట్లాడితే పేదల కోసం తాము చావడానికి కూడా సిద్ధమని అన్నారు. ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి సవాల్‌ను తాము స్వీకరిస్తున్నామన్నారు. వారి కోసం తమ పదవులు త్యాగం చేసేందుకు తాము రెడీగా ఉన్నామని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. 'మా ఎమ్మెల్యే , ఎంపీ పదవులు వదులుకునేందుకు రెడీ. శనివారం రాత్రి బీజేపీ అధ్వర్యంలో మూసీ బాధితుల ఇంట్లోనే ఉంటాం, అక్కడే పడుకుంటాం. మా పార్టీ ఎంపీలు , ఎమ్మెల్యేలు మూసీ , హైడ్రా బాధితుల ఇళ్లలో ఉండాలని నిర్ణయించాం. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తే మేము మూడు నెలలు అక్కడే ఉండేందుకు సిద్ధం. వచ్చే రోజులన్నీ బీజేపీవే. రాబోయే రోజుల్లో మీమే అధికారంలోకి రాబోతున్నం. కేటీఆర్ అరెస్ట్ అంటూ కాంగ్రెస్ డ్రామా ఆడుతుందని కిషన్‌రెడ్డి విమర్శించారు. మహారాష్ట్రలో రేవంత్‌రెడ్డి ఏ మొఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని కిషన్‌రెడ్డి నిప్పులు చెరిగారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్‌రెడ్డి అబద్దాలు చెబుతున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన చర్యల వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మాటలు ప్రజలకు.. మూటలు పార్టీకి అన్నట్లుగా.. కేసీఆర్ బాటలోనే రేవంత్‌రెడ్డి పాలన కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి మహారాష్ట్రలో ఏ ముఖం పెట్టుకుని ప్రచారం చేస్తున్నారని ప్రశ్నించారు. అశోక్‌నగర్ లైబ్రరీ వద్ద నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇంకా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించలేదు. మరోవైపు ధాన్యం కొనుగోళ్లలో వైఫల్యం చెందిందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలుచేయలేదని విమర్శించారు. హైదరాబాద్ శిల్పకళావేదికలో ఈనెల 21 నుంచి 24 వరకు లోక్ మంథన్ నిర్వహించనున్నట్లు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. బేగంపేట పర్యాటక భవన్‌లో లోక్ మంథన్‌పై కేంద్రమంత్రి మీడియా సమావేశం నిర్వహించారు. హైదరాబాద్‌లో ఈ ఏడాదిలో అంతర్జాతీయ సాంస్కృతిక మహోత్సవంగా లోక్‌మంథన్‌ను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈనెల 21న స్టాళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలను మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, 22న లోక్‌మంథన్‌ను రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రారంభిస్తారని కిషన్‌రెడ్డి వెల్లడించారు. అదేవిధంగా 24న జరిగే ముగింపు కార్యక్రమానికి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, గజేంద్ర సింగ్ షేకావత్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి కవులు, కళాకారులు, విదేశీ అతిథులు హాజరుకానున్నట్లు కేంద్రమంత్రి పేర్కొన్నారు. 'రేవంత్ రెడ్డి తెలంగాణలో ఏం చేశారో చెప్పి మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలి. నువ్వు సీఎం అయ్యాక చేసింది ఏంటంటే రెచ్చగొట్టే ప్రసంగాలు , విద్వేష పూరిత వ్యాఖ్యలు తప్ప ఏం ఉంది. మాజీ సీఎం కేసీఆర్ తిట్టినా తిట్ల పురాణాన్ని రేవంత్ రెడ్డి , కేటీఆర్‌లకు అందించినట్లు ఉంది. కేసీఆర్ , రేవంత్ రెడ్డిలు నిరుద్యోగులకు ఏం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఫెయిల్ అయ్యారు. ఏ మొహం పెట్టుకుని మహారాష్ట్ర రైతులకు హామీ ఇస్తున్నారు. కౌలు రైతులు , రైతు కూలీల హామీలు ఏమయ్యాయి. 11నెలల్లో ఎంతమందికి రుణామాఫీ చేశారు. పోలీసులు గతంలో ఫామ్‌హౌస్‌ల కోసం పని చేశారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి కోసం పనిచేస్తున్నారు. హైదరాబాద్‌లో దేవాలయాలపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు.మజ్లిస్ ఆదేశాలకు తలొగ్గి రాహుల్ గాంధీ ద్వారా అసదుద్దీన్ ఓవైసీ హైదరాబాద్ నగర కమిషనర్‌ను ట్రాన్స్‌ఫర్ చేశారు. ఇక్కడ ఇవన్నీ చాలవన్నట్లు మహారాష్ట్ర ప్రచారానికి రేవంత్ వెళున్నారు. కలెక్టర్ల మీద దాడులు, రైతుల మీద కేసులు తప్పా రేవంత్ రెడ్డి సర్కార్ ఏం చేస్తుంది. జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయాలు పెండింగ్‌లో ఉన్నాయి. కేసీఆర్ పుణ్యమా అని రూ. 8లక్షల కోట్లు అప్పు ఏర్పడింది. కేసీఆర్ , రేవంత్ రెడ్డి వైఖరీ ఓటు బ్యాంకు రాజకీయం చుట్టూ తిరుగుతుంది' అని కిషన్ రెడ్డి విమర్శించారు.

## గ్రూప్ 3 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ సంతోష్



గద్వాల , నవంబర్ 15(ప్రభాత ఉదయం) జిల్లాలో ఈనెల 17, 18 తేదీలలో జరగనున్న గ్రూప్-3 పరీక్షలను పకడిబందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అధికారులను ఆదేశించారు . జిల్లాలో నిర్వహించే గ్రూప్-3 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాటు చేసిన 25 పరీక్ష కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రతి పరీక్ష కేంద్రంలో త్రాగునీరు, ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంచుతూ వెలుతురు, ఫర్నిచర్, ఫ్యాన్లు ఇతర సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి, 144 సెక్షన్ అమలు చేస్తూ జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని తెలిపారు. 17 వ తేదీన 2 సెషన్లు, 18న ఒక సెషన్ ఉంటాయని, పరీక్ష కేంద్రాలలో ఎలక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లకు అనుమతి ఉండదని, అభ్యర్థులు పరీక్ష సమయానికి ఒక గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, ఆర్. టి. సి. అధికారులు సమయానుసారంగా బస్సులు నడిపించాలని, తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల ప్రకారం నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అభ్యర్థులను మొదటి పేపర్ కు ఈ నెల 17వ తేదీన ఉదయం 8.30 గంటలకు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష ఉంటుందని, రెండవ పేపర్ మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు. ఉదయం పరీక్షకు 9.30 గంటలకు గేటు మూసివేయడం జరుగుతుందని, పరీక్ష సాగుతున్న సమయంలో ప్రతి అరగంటకు ఒకసారి షార్ట్ బెల్, పరీక్ష ముగిసే 5 నిమిషాల ముందు షార్ట్ బెల్, పరీక్ష ముగిసే సమయానికి లాంగ్ బెల్ మోగిస్తారని తెలిపారు. 18వ తేదీన ఒక పేపర్ ఉంటుందని, ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు పరీక్ష జరుగుతుందని, ఈ పేపర్ కు మొదటి రోజు ఉదయం పేపర్ నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. 9.30 గంటలకు ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షా కేంద్రంలోనికి అనుమతి ఉండదని, అభ్యర్థులు ఈ సమయాన్ని గుర్తుంచుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ వెంట ఎలాంటి ఎలెక్ట్రానిక్ పరికరాలు, చేతి గడియారాలు, మొబైల్ లు తీసుకురాకూడదని తెలిపారు.

## ఆదివాసీ బిడ్డ మహిళ ముర్మును రాష్ట్రపతిని చేశాం

**మొదటి పేజీ తరువాయి...**
గుర్తైందన్నారు. గిరిజన సమాజం దేశాభివృద్ధి రేసులో వెనుకబడింది. దేశ స్వాతంత్ర్యానికి ఒక పార్టీ లేదా ఒక కుటుంబం సహకరించిందని చేసే ప్రచారం తప్పన్నారు. గిరిజన సమాజంలోని ఎందరో మహానాయకులు త్యాగాలు చేశారని ప్రధాని మోడీ అన్నారు. గిరిజన సమాజం చేసిన కృషికి చరిత్రలో సముచిత స్థానం దక్కలేదన్నారు. ఏళ్ల తరబడి గిరిజన సంఘం నిర్లక్ష్యానికి గురైంది. గిరిజన సమాజం, సహకారం, త్యాగాన్ని తుడిచిపెట్టే ప్రయత్నం జరిగిందన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులపై ఎలాంటి శ్రద్ధ తీసుకోలేదన్నారు. వారి జీవితాల్లోని కష్టాలను తగ్గించడానికి, మా ప్రభుత్వం 24 వేల కోట్ల రూపాయలతో ప్రధానమంత్రి జన్మన్ యోజనను ప్రారంభించింది. దేశంలోని అత్యంత వెనుకబడిన గిరిజనుల ఆవాసాల అభివృద్ధికి ఈ పథకం భరోసా ఇస్తోందని అన్నారు. అత్యంత వెనుకబడిన గిరిజనులకు మన ప్రభుత్వం వేల సంఖ్యలో శాశ్వత గృహాలను ఇచ్చిందని ప్రధాని అన్నారు. రాముడిని యువరాజును చేసింది గిరిజన సమాజమేనని ప్రధాని మోడీ అన్నారు. భారతదేశ సంస్కృతిని, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం వందల ఏళ్లుగా పోరాటానికి నాయకత్వం వహించినది గిరిజన సమాజం. భారతదేశ సంస్కృతి, స్వాతంత్ర్య పరిరక్షణ కోసం గిరిజన సమాజం వందల ఏళ్ల పాటు పోరాటాన్ని నడిపిందన్నారు. గిరిజన సమాజం ప్రకృతిని, ప్రాచీన వైద్య విధానాలను సజీవంగా ఉంచిందన్నారు. గత ప్రభుత్వాలు వెనకబడిన వర్గాల సంక్షేమం గురించి ఎప్పుడూ ఆలోచించలేదని.. వారి అభివృద్ధి కోసం కృషి చేయలేదని ప్రధాని విమర్శించారు. సమాజానికి దూరంగా నివసిస్తున్న ఆదివాసీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. వారు పండించే దాదాపు 90 అటవీ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇచ్చామన్నారు. ఆదివాసీ యువత క్రీడలలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారని.. వారిని మరింత ప్రోత్సహించడానికి అనేక క్రీడా సౌకర్యాలను ప్రారంభిస్తున్నామని తెలిపారు. ఆదీవాసీలకు చదువు, సంపద, వైద్య సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. వారి సంక్షేమానికి ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేశామని.. బడ్జెట్‌ను రూ.25,000 కోట్ల నుంచి రూ.1.25 లక్షల కోట్లకు పెంచామని ప్రధాని వెల్లడించారు.




పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడుతున్న పాలమూరు ఎంపీ డీకే అరుణ


## ప్రజా పోరాటాలకు సిద్ధం కండి

### గద్వాల బీజేపీ శ్రేణులకు ఎంపీ డీకే అరుణ పిలుపు
### గద్వాల డీకే బంగ్లాలో పార్టీ సభ్యత్వ నమోదుపై అవగాహన కార్యక్రమం
### క్రియాశీలక సభ్యులను ఘనంగా సన్మానించిన ఎంపీ డీకే అరుణ

గద్వాల ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం) ప్రజా వ్యతిరేక ఈ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి బీజేపీ కార్యకర్తపై ఉందని మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. శుక్రవారం గద్వాలలో పార్టీ క్రియాశీల సభ్యత్వాలు చేసిన ముఖ్య నాయకులు, కార్యకర్తలను ఆమె ఘనంగా సన్మానించారు. అనంతరం పార్టీ సభ్యత్వాలపై వారికి దిశా నిర్దేశం చేశారు. పార్టీ బలోపేతం కావాలన్నా, పార్టీలో పదవులు దక్కాలన్నా.. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడాలన్నారు. భవిష్యత్తులో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా డిసెంబర్ 1 నుంచి మండలస్థాయి నుంచి పాదయాత్రలు చేయాలని పిలుపునిచ్చారు. డిసెంబర్ 1 నుంచి మండల స్థాయి నుంచి బీజేపీ పాదయాత్రలు, ఒకే విడతలో రైతు రుణ మాఫీ కాలేదు, 1500 రైతు బందు ఇవ్వలేవు, వడ్లు కొనకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. దేశ భవిష్యత్ కోసం ప్రతి కార్యకర్త అంకిత భావంతో పని చేయాలన్నారు. గద్వాల బీజేపీ శ్రేణులకు ఎంపీ డికె. అరుణ టార్గెట్ ఇచ్చారు.కష్టపడి పనిచేస్తేనే పార్టీలో పదవులు అవకాశాలు దక్కుతాయన్నార. ప్రతి బూత్ లో ఇద్దరు క్రియాశీల సభ్యులు ఉండాలని,ప్రతి క్రియాశీలక సభ్యుడు ఒక్కొక్కరు 100 మందిని చేర్పించాలన్నారు.ప్రతి ఒక్కరిని పార్టీ లో చేర్పించాలన్నారు.పార్టీ కోసం కస్టపడి బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు మంచి అవకాశాలు లభిస్తాయన్నారు.పార్టీ సభ్యత్వల్లో మహిళలను చేర్పించే విధంగా కార్యకర్తలు చొరవ చూపెట్టాలన్నారు. వారం రోజుల్లో 15వేల మందిని చేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి, అసెంబ్లీ కో కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థులు బలిగేర శివా రెడ్డి ,పట్టణ అధ్యక్షుడు బండల వెంకట రాములు, రాష్ట్ర మహిళ మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి ,కౌన్సిలర్ త్యాగరాజు, బిజెపి సీనియర్ నాయకులు మీర్జాపూరం రామచంద్ర రెడ్డి ,మధుసూదన్ అయ్య తదితరులు ఉన్నారు..

## బీఆర్ఎస్ కార్యకర్తలపై కక్ష సాధింపు

**మొదటి పేజీ తరువాయి...**
ప్రభుత్వం గుంజేసుకుంటుందని రైతులు చెబుతున్నారు. కేవలం ఎకరం భూమి రూ. 10 లక్షలకు గుంజేసుకుంటున్నారని రైతులు బాధపడుతున్నారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా రైతులు 9 నెలలగా పోరాటం చేస్తున్నారు. లగచర్ల, హకీంపేటతో పాటు మరో రెండు తండాల ఆడబిడ్డలు రోదిస్తున్నారు. కష్టపడి సాధించుకున్న తెలంగాణలో రేవంత్ రెడ్డి రాబందు మాదిరిగా వ్యవహరిస్తున్నారు. ఫార్మా కంపెనీలు కాలుష్యమని ఆయన ప్రచారం చేశారు. అదే ఫార్మాను కొడంగల్ తెస్తా.. 3 వేల ఎకరాలు రావాలని పేదల భూములు గంజుకుంటున్నారు. దీంతో స్థానిక రైతులు మర్లబడ్డారు. 9 నెలలుగా పోరాటం చేస్తున్నా ఎవరూ పట్టించుకోలేదు. అధికారుల ముందు నిరసన తెలిపితే దాడుల పేరిట అరెస్టులు చేసి జైల్లో వేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఇవాళ లగచర్లలో దుర్మార్గమైన పరిస్థితి నెలకొని ఉంది. కులగణనలో పాల్గొని వచ్చిన పంచాయతీ సెక్రటరీని కూడా అరెస్టు చేసి జైల్లో వేశారు. ఆ సంఘటనలో పాల్గొనలేదు.. అయినా తనను జైల్లో వేశారని ఆ యువకుడు చెబుతున్నాడు. ఇంకో యువకుడు వనపర్తిలో చదవుకుంటున్నాడు. ఈ ఘటన గురించి తెలుసుకుని మా ఇంటి వాళ్లు ఎలా ఉన్నారో అని వస్తే నన్ను కూడా తీసుకెళ్లారని చెప్పారు. 70 మందిని అరెస్టు చేసి రెండు డీసీఎంలలో తీసుకెళ్లారని చెప్పారని కేటీఆర్ తెలిపారు. దుద్యాల మండల పార్టీ అధ్యక్షుడు శేఖర్ అనుచరులు కూడా ఈ దాడుల్లో పాల్గొన్నారు. వారి భూములు కూడా ఈ ఫార్మా విలేజ్‌లో పోతున్నాయి. రమేశ్, నర్సింహులు, రాములు అనే కాంగ్రెస్ కార్యకర్తలు కూడా దాడులు చేశారు. 70 మందిని తీసుకెళ్తే.. తిరుపతి రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యకర్తలను వదిలేశారట. బీఆర్ఎస్ వాళ్లు 21 మందిని రిమాండ్‌కు పంపి.. మిగతా వారిని ఇంటికి పంపించచారట. కేవలం బీఆర్ఎస్ వాళ్లనే మాత్రమే జైల్లో పెట్టాలని అనుముల తిరుపతి రెడ్డి ఆదేశాలు ఇచ్చారట. ఎలాంటి పదవి లేని తిరుపతి రెడ్డికి అధికారులు, పోలీసులు మోకరిల్లుతున్నారని కేటీఆర్ మండిపడ్డారు.



## కాంగ్రెస్ విజయోత్సవ వేడుకలకు రంగం సిద్ధం

**మొదటి పేజీ తరువాయి...**
ప్రజాపాలన- విజయోత్సవాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష చేశారు. ప్రజాపాలన-విజయోత్సవాల్లో శాఖలవారీగా, విభాగాల వారీగా ప్రభుత్వం తొలి ఏడాదిలో సాధించిన విజయాలను, చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు. ఈసందర్భంగా డిసెంబర్ 9 వరకు ప్రజాపాలన విజయోత్సవాలపై చేపట్టే కార్యక్రమాలను సీఎంకు అధికారులు వివరించారు. ఈ నెల 19న వరంగల్ వేదికగా.. 22 జిల్లాల్లో ఇందిరా మహిళాశక్తి భవనాలకు శంకుస్థాపన చేస్తారు. విజయోత్సవాల్లో భాగంగా వరంగల్, కరీంనగర్.. మహబూబ్‌నగర్ జిల్లాల్లో సీఎం రేవంత్ బహిరంగ సభలు నిర్వహిస్తున్నారు. ఇక డిసెంబర్ 7,8,9 తేదీల్లో విజయోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేలా ప్లాన్ చేసింది. డిసెంబర్ 7న ట్యాంక్‌బండ్‌పై , 8న సచివాలయంలో .. 9న నెక్లెస్ రోడ్‌లో విజయోత్సవ వేడుకలు జరపనున్నారు. విజయోత్సవాల్లో భాగంగా డిసెంబర్ 9న సచివాలయంలో తెలంగాణతల్లి విగ్రహావిష్కరణ చేయనున్నారు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు రాష్ట్రవ్యాప్తంగా మహిళలను ఆహ్వానించాలని నిర్ణయించారు. మహిళా సాధికారత, రైతుల సంక్షేమాన్ని సభల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోంది. అలాగే నియోజకవర్గాల వారీగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో రాష్ట్రమంతా పండుగ వాతావరణం నెలకొననుంది.

## భూములు లేని నిరుపేదలను రెచ్చగొట్టారు

**మొదటి పేజీ తరువాయి...**
పొంగులేటి. జనవరి నెల నుంచి తెల్ల రేషన్ కార్డు ఉన్న వారికి సన్న బియ్యం అందిస్తామని, రాష్ట్ర వ్యాప్తంగా రైతు పండించిన ప్రతీ గింజ కొంటామన్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. అంతేకాకుండా%"% రైతుల కోసం అని కల్లాల బాట, మరో బాట అంటూ ఎవ్వరు పాదయాత్ర చేసి మోకాళ్లు అరగగొట్టుకోవాల్సిన పనిలేదని, డిసెంబర్ లోపు పక్కగా మిగిలిన రైతులకు రుణ మాఫీ చేస్తామని మంత్రి పోగులేటి హామీ ఇచ్చారు. మిగిలిన 13 వేల కోట్లు చెల్లిస్తామని, త్వరలో రైతు భరోసా ఒక కిస్తి చెల్లిస్తామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

## త్వరలోనే బీఆర్ఎస్ నుంచి మరిన్ని చేరికలు

**మొదటి పేజీ తరువాయి...**
విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్తానని చెప్పారు. అలాగే పార్టీల్లో ఉన్న ఇబ్బందులను సైతం సరి చేస్తానని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మరోవైపు ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. ఈ సందర్భంగా కేబినెట్ విస్తరణతోపాటు పలు అంశాలపై పార్టీ పెద్దలతో ఆయన చర్చించినట్లు తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో ప్రస్తుతం కుల గణన జరుగుతుంది. అదే విధంగా మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఆయా అంశాలపై సైతం ఆయన పార్టీ సీనియర్లతో చర్చించినట్లు సమాచారం. ఇంకోవైపు గతేడాది చివరల్లో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రభుత్వం కొలువు తీరింది. దాంతో బీఆర్ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది. ఇక సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో పలువురు బీఆర్ఎస్ అగ్రనేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో కేవలం కేసీఆర్ ఫ్యామిలీ మాత్రమే ఉన్నదన్నట్లుగా పరిస్థితి మారింది.ఇక ఈ ఏడాది మే, జూన్ మాసాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలు దాదాపు అన్ని ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నాయి. అదే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు కనీసం డిపాజిట్ కూడా దక్కక పోవడం గమనార్హం. మరికొద్ది రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో సైతం అన్ని విజయావకాశాలను ఒడిసి పట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. అందుకోసం రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్‌లోని అగ్రనేతలను సైతం పార్టీలోకి తీసుకు వచ్చేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ పక్కా ప్రణాళికలతో ముందుకు వెళ్తుంది. ఈ నేపథ్యంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌పై విధంగా వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తుంది.

## వరి సాగులో తెలంగాణ అగ్రస్థానం


**మొదటి పేజీ తరువాయి...**
ఆరపోసిన దగ్గర రైతులు ఆందోళన చేస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఆధిపత్య పోరు ఉండొచ్చు. రాష్ట్రంలో రెండో స్థానం కోసం బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య ఆధిపత్య పోరు ఉండొచ్చు. మీ ఆధిపత్య పోరు కోసం రైతాంగాన్ని ఆందోళనకు గురిచేయొద్దు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన గైడ్ లైన్స్ ప్రకారమే మేము ధాన్యం కొనాలి. మీకు రైతుల మీద ప్రేమ ఉంటే గైడ్ లైన్స్ మార్చండి..కృత్రిమ ఆందోళనతో శునకానందం పొందడం సరికాదు. సబ్ కమిటీ రిపోర్ట్ వచ్చాక రైతు భరోసా ఇస్తాం. రైతులను ఇబ్బంది పెట్టే రాజకీయ క్రీడను పార్టీలు మానుకోవాలి" అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.

# రాజేంద్రనగర్ సర్కిల్‌లో వెలగని వీధి దీపాలు

బుద్వేల్, నవంబరు15 (ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్‌లో చాలా బస్తీలలో వీధి దీ పాలు వెలుగడం లేదు. ప్రధాన రహదారులలో కూడా అంధకారం నెలకొంది. నెలల తరబడి వీధి దీపాలు వెలుగకపోయినా ఎవరు పట్టించుకోవడం లేదు. రాజేంద్రనగర్ సర్కిల్ లో వీధి దీ పాల పర్యవేక్షణ చూసే సురేందర్ కు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోతుంది. వీధి దీపాల కోసం డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ ను కలసి విన్నవించుకున్న ఎలాంటి పనులు జరుగడం లేదు. జోనల్ కమిషనర్ స్పందించి సాయంత్రం వేళలలో రాజేంద్రనగర్ సర్కిల్ లోని బస్తీలు, కాలనీలు, ప్రధాన రహదారులలో పర్యటించి ఎక్కడైతే వీధి దీపాలు వెలుగడం లేదో అక్కడ వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని ఆయా కాలనీల అధ్యక్షులు కోరుతున్నారు.

**బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో...**

శ్రీ బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో పలు వీధులలో వీధి దీపాలు వెలుగడం లేదని ఆ కాలనీ సం క్షేమ సంఘం అధ్యక్షుడు ఎం.గోపాల్ రెడ్డి వాపోయారు. ఇదే విషయమై రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్ కు చెప్పినా ఫలితం లేకుండా పోయిందని అంటున్నారు. ఎలక్ట్రికల్ పనులు చూసే సురేందర్ కు విన్నవించుకున్నా నా చేతులో ఏమి లేదని సమాదానం ఇస్తున్నారన్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ లో వీధి దీపాలు పాడైతే కొత్తవి వేయడానికి ఉండటం లేదని వారు సమాదానం ఇస్తున్నారన్నారు. వీధి దీపాలు వెలుగకపోవడంతో కాలనీలలో పాములు తిరుగుతున్నాయని గుర్తు చేశారు. అధికారులు స్పందించి శ్రీ శివసాయి కాలనీలో వీధి దీపాలు వెలిగేటట్లు చూడాలని కోరుతున్నారు.


బస్తీలలో అంధకారం


బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లో పట్ట పగలు తిరుగుతున్న పాములు


ఎం గోపాల్ రెడ్డి

**పీడీపీ చౌరస్తా నుంచి హిమాయత్ సాగర్ వరకు**

పీడీపీ చౌరస్తా నుంచి హిమాయత్ సాగర్ ఔటర్ రింగ్ రోడ్డును కలిసి రేడియల్ రోడ్డు -2 లో చాలా లైట్లు వెలుగడం లేదు. దీంతో ప్రధాన రహదారిలో ఉన్న సెంట్రల్ లైట్స్ పనిచేయక అందకారం నెలకొంది. చీకటి గా ఉ ఒడటం వల్ల ఈ రహదారిలో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు. ఈ రహదారిలో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఇక్కడ లైట్లు వెలుగకపోవడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.

**రాజేంద్రనగర్‌లోను వెలగని వీధి దీపాలు :**

రాజేంద్రనగర్ బస్తీలో నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో వీధి దీపాలు వెలుగడం లేదని నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేముల వెంకటేశం, ఎస్.వెంకటేశ్ వా పోయారు. బస్తీలలో వెలుగని వీధి దీపాలను మార్చి కొత్తవి ఏర్పాటు చేయాలని వారు కోరుతున్నారు.

**ఆ ఒక్కటి అడగకు: డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్**

వీధి దీపాలకోసం మాత్రం అడగకండి. ఇతర ఏ పనులైన చేయవచ్చు కానీ వీధీ దీపాలు మార్చాలని సూచిస్తే కొత్త లైట్లు లేవని సమాధానం వస్తుంది. అదికారులు జోనల్ కమిషనర్ కార్యాలయంలో ఉండటం వల్ల మా మాట వినడం లేదు. సమస్యను జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించేటట్లు చూస్తాను.


అత్తాపూర్‌లో జరిగిన అయ్యప్ప స్వామి పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## అత్తాపూర్‌లో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, నవంబరు 15(ప్రభాత ఉదయం) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ లో స్థానిక శ్రీ అయ్యప్ప సేవా సమితి నిర్వాహకులు ఎం మల్లికార్జున గౌడ్, ఎం భాస్కర్ గౌడ్ ల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు నిత్య అన్నదాన కార్యక్రమం చేపట్టారు. శుక్రవారం ఈ అన్నదాన కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ... ఆధ్యాత్మికత తో మనశ్శాంతి, సన్మార్గం లభిస్తుందన్నారు. అయ్యప్ప స్వాములకు ఎం మల్లికార్జున గౌడ్, భాస్కర్ గౌడ్ లు అన్నదాన కార్యక్రమం చేపట్టటం అభినందనీయమన్నారు. ఎంతో కఠోర దీక్షతో అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాజేంద్రనగర్ యువజన కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ ,జిల్లా కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి , కాంగ్రెస్ బి బ్లాక్ ప్రెసిడెంట్ కాలేధ్ ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మిద్దెల సురేష్ రెడ్డి , కావూరి వెంకటేష్ , రమాదేవి ,గోపి గౌడ్ ,శంకరయ్య గౌడ్ , రవీందర్ గౌడ్ ,అమరేందర్ ,మధుబాబు, భీమేష్, లింగప్ప ,తదితరులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సన్మానిస్తున్న అయ్యప్ప స్వాములకు నిత్యాన్న దాన నిర్వాహకులు ఎం భాస్కర్ గౌడ్

## సమగ్ర కుటుంబ సర్వేకు అపూర్వ స్పందన

బుద్వేల్, నవంబరు15(ప్రభాత ఉదయం): సమగ్ర కుటుంబ సర్వేకు రాజేంద్రనగర్ సర్కిల్ లో అనూహ్య స్పందన లభిస్తుందని రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె. రవి కుమార్ అన్నారు. హసన్ నగర్‌లో శు క్రవారం జరిగిన సమగ్ర కుంటుంబ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్ లో 85వేల నివాస సముదాయాలు ఉండగా, ఇప్పటి వరకు 20వేల కుటుంబాలకు చెందిన వారి నుంచి సమగ్ర కుటుంబ సర్వే వివరాలను సేకరించడం జరిగిందన్నారు. అందుకోసం రాజేంద్రనగర్ సర్కిల్ లోని ఐదు డివిజన్లలో 640మంది ఎన్యుమరేటర్లు పనులు చేస్తున్నారన్నారు. ప్రజలు ఎన్యుమరేటర్లకు పూరి వివరాలు అందజేయాలన్నారు.


హసన్ నగర్‌లో సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలిస్తున్న డిప్యూటీ కమిషనర్ కె రవికుమార్

## విజేతలకు బహుమతులు

బుద్వేల్, నవంబరు15(ప్రభాత ఉదయం): బాలల దినోత్సవాలను పురస్కరించుకుని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీలలో శివరాంపల్లి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు బహుమతులు లభించాయి. పాటల పోటీలలో 8వ తరగతి కి చెం దిన ఎన్.నరేశ్, చిత్రలేఖనంలో డి.విగ్నేష్, కథల పోటీలలో జి.యశ్వితలు బహుమతులు గెలుచుకున్నారు.



బహుమతులు గెలుచుకున్న విద్యార్థులు


సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్

## అత్తాపూర్ రాంబాగ్‌లో ప్రారంభమైన దంగల్ (కుస్తీ) పోటీలు

బుద్వేల్, నవంబరు 15(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ రాంబాగ్ మైదానంలో శుక్రవారం సాయంత్రం దంగల్ (కుస్తీ) పోటీలు ప్రారంభమైనాయి. ఈ పోటీలను రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ నిర్వాహకులు గౌరిగె రాజు పహిల్వాన్, నారగూడెం మల్లారెడ్డిలతో కలసి ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయి పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ, యువత దేహ దారుఢ్యాన్ని పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని జీవించడానికి కుస్తీ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. యువత సన్మార్గంలో నడుచుకుంటు సమాజానికి మంచి చేసే వారిగా ఎదగాలన్నారు. సర్దార్ వల్లబాయి పటేల్ కేసరి కుస్తీ పోటీల పేరుతో గత ఆరు సంవత్సరాలుగా గౌరిగె రాజు పహిల్వాన్ కుస్తీ పోటీలను నిర్వహిస్తు వస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కుస్తీ పోటీలకు నగరం నలుమూలల నుంచి స్త్రీ. పురుషులు, యువకులు హాజరైనారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహ్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, కార్యదర్శి ఎం.కొమురయ్య, రాజేంద్రనగర్ నియోజకవర్గం కన్వీనర్ పొన్నమోని మల్లేశ్ యాదవ్. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుబాష్ రెడ్డి, అత్తాపూర్ ఇన్స్ పెక్టర్ టి.వెంకట్రామిరెడ్డి, సీనియర్ జర్నలిస్టు, సామాజిక కార్యకర్త మ్యాడం మధుసూదన్, నాయకులు షాబాద విజయ్ కుమార్. నల్లింగ్ రమేశ్, ఎం.బాలసుబ్రమణ్యం, ఎస్.జయానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కుస్తీ పోటీలను పర్యవేక్షిస్తున్న నిర్వాహకులు రాజు పహిల్వాన్ , నార గూడెం మల్లారెడ్డి లు





దీపోత్సవం


గోపూజ

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుద్వేల్ శ్రీ శివసాయి కాలనీలో గల అలివేలు మంగ స్మార్త పాఠశాలలో చైర్మన్ కృష్ణమోహన్ ఆధ్వర్యంలో నిర్వహించిన దీపోత్సవ కార్యక్రమం. వేధ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు శివలింగం నమూనాలో దీపాలంకరణ చేసి పూజలు నిర్వహిం చారు. గో పూజలు చేసారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం


సిద్దుల గుట్ట శ్రీ సిద్ధేశ్వర స్వామీ దేవాలయంలో పూజలు చేసిన అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీ శంకర్

## సిద్దేశ్వర స్వామీని దర్శించుకున్న అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్‌లు

బుద్వేల్, నవంబరు15(ప్రభాత ఉదయం): శుక్రవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరిం చుకుని శంషాబాద్ మండలం లోని సిద్దుల గుట్టలో వెలసిన శ్రీ సిద్దేశ్వర స్వామీ దేవాలయాన్ని అత్తాపూర్ కార్పొరేటర్ మొండ్ర సంగీత గౌరీశంకర్ దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా దీపాలు వెలిగించి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కార్తీక పౌర్ణమి రోజున దీపాలు వెలిగిస్తే ఎన్నో జన్మల పుణ్యం లబిస్తుందని పురాణాలు చెబుతున్నాయన్నారు. శివ పార్వతులకు ఎంతో ప్రత్యేకమైన మాసం కార్తీక మాసం అని గుర్తు చేశారు. ఈ మాసంలో శివుని దర్శించుకుంటే మంచిదన్నారు. ఈ పూజా కార్యక్రమంలో సులిగె దేవేందర్, లావణ్య దంపతులు. పాల్గొన్నారు.


దీపాలు వెలిగించి పూజలు చేస్తున్న సంగీత




# తెలంగాణలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వెంటనే అమలు చేయాలి

## గోవిందు నరేష్ మాదిగ

బుద్వేల్, నవంబరు15(ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాకుండ మోసం చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయ పతనం ఖాయమని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అద్యక్షులు గోవిందు నరేశ్, ఎంఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగలు హెచ్చరించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ అనుబంధ సంఘాల సమీక్షా సమావేశం శుక్రవారం బుద్వేల్ లోని అరుంధతీ సంక్షేమ సంఘం ఆవరణలో పి.నర్సింహ్మా మాదిగ ఆధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ మీద సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వగానే దేశం లో మొట్ట మొదట స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. ఎస్సీ వర్గీకరణ లేకుండానే 11.062 టీచర్ పోస్టులను భర్తీ చేసి మాదిగలకు రేవంత్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశాడన్నారు. నేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి కావాలనే ఎస్టీ వర్గీకరణను జాప్యం చేస్తున్నాడన్నారు. తన రాజకీయ ఎదుగుదలకు పునాదిగా నిలబడిన మాదిగలను దూరం చేసుకుంటే రేవంత్ రెడ్డి రాజకీయ పతనం కాక తప్పదన్నారు. వెంటనే సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణను తెలంగాణలో అమలు లోకి తీసుకురావాలన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగేంత వరకు ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయించే పోరాటానికి తప్ప మాదిగలకు మరొక మరో దారి లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన తర్వాత కూడా మాలలు ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి ప్రయత్నాలు చేయడం దుర్మార్గమన్నారు. మాదిగలు తమకు రావాల్సిన న్యాయమైన హక్కుల కోసం ధర్మ పోరాటం చేస్తుంటే మాదిగలకు న్యాయం దక్కకూడదని కుట్రబుద్ధితో మాలలు అధర్మ పోరాటం చేస్తున్నారన్నారు. అయినా ధర్మం గెలిచి తీరుతుందని, ఎస్సీ వర్గీకరణ జరిగి తీరుతుందని మాదిగలు నమ్ముతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్ వై అశోక్ మాదిగ, ఎంఎస్ పీ జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు మాదిగ, ఎంఎస్ పీ సీనియర్ నాయకులు మద్దిలేటి మాదిగ, క్యాసారం శంకర్ రావు మాదిగ, మెడ్చల్ జిల్లా అధ్యకుడు కేశసాగ రాంచందర్ మాదిగ, వికరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ మాదిగ, నాయకులు బైరపోగు శివకుమార్ మాదిగ వంగ ప్రణయ్ మాదిగ, మల్లికార్జున మాదిగ, పోతురాజు యాదయ్య మాదిగ, ప్రశాంత్ మాదిగ సిద్దులు మాదిగ, ఎన్ రాంచందర్ మాదిగ, కె.ప్రవీణ్ కుమార్ మాదిగ, భాను మాదిగ, శివాజీ మాదిగ, ప్రవీణ్ మాదిగ లు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గోవిందు నరేష్ మాదిగ

# కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు న్యాయం

## గద్వాల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్.. బీరెల్లీ గ్రామంలో మహిళా సభ్యత్వ నమోదు

గద్వాల, నవంబర్ 15(ప్రభాత ఉదయం) కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో మహిళలకు న్యాయం జరుగుతుందని గద్వాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోన్ పాడ్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం గద్వాల మండల పరిధిలోని బీరెల్లి గ్రామంలో అఖిలభారత మహిళా కాంగ్రెస్ సభ్యత కార్యక్రమాన్ని మొబైల్ యాప్ ద్వారా మహిళలు నమోదు కార్యక్రమం నిర్వహించారు .ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేయటంతో మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. మహిళా సభ్యత్వం, మహిళలను రాజకీయ ఆర్థిక, విద్యాసామాజికపరంగా ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,బీరెల్లీ గ్రామ మాజీ సర్పంచ్ జయన్న, రవీంద్రర్ రెడ్డి, దేవన్న,తిమ్మన్న,బోయ వెంకటేష్, ఏపోన్,మోహన్,మద్దెలబండ వెంకటేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం స్వీకరించిన మహిళతో గద్వాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్



# నేడు హిమాయత్ సాగర్, శంషాబాద్‌లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం

శంషాబాద్/బండ్లగూడ నవంబర్ 15( ప్రభాత ఉదయం) హిమాయత్ సాగర్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని మిలిటరీ-2 విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరాలో సన్ సిటీ ప్రధాన రహదారి, పి అండ్ టి కాలనీ, ఏ బి సి డి, స్పెషల్ బ్లాక్స్, మ్యాప్ల్ టౌన్, విశ్వాస్ టౌన్, మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సన్ సిటీ విద్యుత్ ఫీడర్ పరిధిలో హిమగిరి నగర్, గండం గూడ, వెస్ట్ ఎండ్ కాలనీ, శాంతినగర్, లక్ష్మీ నగర్, హైదర్ షాకోట్ ప్రాంతాలలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంద ని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ బి అమర్ సింగ్ తెలిపారు. శంషాబాద్ లో.. శంషాబాద్ లోని ధర్మగిరి విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని ప్రాంతాలైన ఓల్డ్ పోలీస్ స్టేషన్, ఏకే టౌన్షిప్, బాల యేసు కాలనీ, ఏ వన్ టౌన్ షిప్, వెల్లంకి నగర్, ఆహమ్మద్ నగర్, మార్త, అక్బర్ కాలనీ, బృందావన్ కాలనీ, సిద్ధప్ప రోడ్డు, పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, చారి నగర్, శాతం రాయి, జెంద ఎక్స్ రోడ్, రైల్వే స్టేషన్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొన్న సామాజికవేత్త

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం) సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా శుక్రవారం గద్వాల మున్సిపాలిటి పరిధిలోని రెవెన్యూ కాలనీలో సమగ్ర సర్వేలో ప్రముఖసామాజిక వేత్త చుక్క సుదర్శన్ రెడ్డి పాల్గొన్నారు. ఏన్యూమరేటర్కు కుటుంబ సభ్యుల వివరాలను దగ్గరుండి నమోదు చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ శారద, తదితరులు పాల్గొన్నారు.



విద్వధ్ గద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా విధి గ్రంథ ఆవిష్కరిస్తున్న కమిటీ ప్రతినిధులు

# శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత గ్రంథ ఆవిష్కరణ

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం) విద్వధ్ గద్వాల సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత పూజా విధి గ్రంథ ఆవిష్కరణ శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి కోటలో చాలా వైభవంగా జరిగింది కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ, వ్రతాలు సామూహికంగా జరిగాయి. ఈ సందర్భంగా దేవాలయ అన్నదాన కమిటీ , ఇతర భక్తులు ముందుగా స్వామిని దర్శనం చేసుకొని తీర్థప్రసాదాలు స్వీకరించి ఆ తర్వాత భక్తుల సమక్షంలో స్వామి గ్రంథ ఆవిష్కరణ జరిగింది. శ్రీ సత్యనారాయణ స్వామి వ్రత గ్రంధా ఆవిష్కరణలో కార్యక్రమంలో గ్రంథకర్త శ్రీ వారణాసి నాగేశ్వర చారి బోరవెల్లి పవన్ కుమార్ వగ్గు నాగరాజు రాజేష్ దేవాలయ అన్నదాన కమిటీ సభ్యులు శ్రీ సుధాకర్ ప్రకాష్ ఇతర భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్తీకపౌర్ణమి వేళ కోటిలింగాల ప్రతిష్టతో భక్తితో పులకరించి పోయిన భక్తులు

## శైవక్షేత్రంలో ఫరుడ విల్లిన ఆధ్యాత్మిక శోభ

కొత్తకోట, నవంబర్ 15(ప్రభాత ఉదయం) వనపర్తి జిల్లా కొత్తకోట మండలం కానాయపల్లి స్టేజి దగ్గర గల సుప్రసిద్ధమైన శైవక్షేత్రం శ్రీకోటి లింగేశ్వరదత్త ఆలయంలో కార్తీక పౌర్ణమి పుర స్కరించుకొని భక్తులతో ఆధ్యాత్మిక శోభ నెల కొంది. శుక్రవారం ఆలయంలోని ధ్యానమందిరం లో కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా కోటిలింగాల ప్రతిష్టతో భక్తులు పులకరించి పోయారు. ఆదోనికి చెందిన వీరశైవ ఆగమ పాఠశాల విద్యార్థులచే రుద్రపఠనంతో భక్తులు భక్తిశ్రద్ధలతో రుద్రహౌమం చేయగా అర్చకులు వేదమంత్రాలతో పదకొండు వేల శివలింగాలు కలిగిన శివకోటి యంత్రాలకు రుద్రపఠనంతో సంకల్ప పూజలు చేయించి భక్తుల స్వహస్తాలతో పదకొండు వేల శివలింగాలు ప్రతిష్ఠింపచేశారు. ఈసందర్భంగా వీరశైవ ఆగమ పాఠశాల అధ్యాపకులు మాట్లాడుతూ... ఎన్నో జన్మల పుణ్యఫలం వలన భక్తులకు ఈ లింగ ప్రతిష్ట చేసే భాగ్యం దక్కిందని దీని వల్ల మీ తరతరాల మీ వంశీకులందరు పుణీతులౌతారని అన్నారు. అనంతరం ఆలయకమిటి భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



కార్తీక పౌర్ణమి సందర్భంగా పూజ నిర్వహిస్తున్న భక్తులు




# బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దు

### ఇథనాల్ బాధితులకు ఎంపీ డీకె అరుణ భరోసా

### గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను కలిసినబాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దు ఇథనాల్ భూబాధిత రైతులు

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ (15) బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దని పాలమూరు ఎంపీ డీకే అరుణ అన్నారు.గద్వాలలోని ఆమె నివాసంలో ఎంపీ డీకె. అరుణను కలిసినబాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ...అబివృద్ధి పేరుతో తమ భూములు లాక్కోవాలని చూస్తున్నారని అరుణమ్మ ఆరోపించార.రాజోలి (మం) పెద్ద ధన్వాడ, మాన్దొడ్డి, చిన్న తాంద్రపాడు, వేణి సోంపురం, కేశవరం, తుమ్మిల్ల, పచర్ల, చిన్న ధన్వాడ, రాజోలి గ్రామల పరిసరాల్లో ఇథనాల్ పరిశ్రమ నెలకొల్పుతున్నారని ప్రతిపాదలు ఇస్తుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.ఈ పరిశ్రమ వస్తే తమ గ్రామాలకు రేడియేషన్ సమస్యలు వస్తాయని బాధిత గ్రామాల రైతుల ఆవేదన చెందుతున్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లడి ఎంపీ డీకే అరుణ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇథనాల్ పరిశ్రమకు కేంద్రమే అనుమతి ఇచ్చిందంటూ వస్తున్న అరోపణలపై ఎంపీ అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇథనాల్ పరిశ్రమ కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపోజల్ పెట్టకుండానే కేంద్రం అనుమతి ఇస్తదా..? అన్నారు. వ్యవసాయ భూములలో పరిశ్రమలు పెట్టాలని ఎవరూ అనుమతించరన్నారు.- పూర్తిస్థాయి డీపీఆర్ పంపాలని కలెక్టర్ ను ఎంపీ డీకే అరుణ కోరారు. బాధితులకు పూర్తిస్థాయి అవగాహన కల్పించకుండా ఇథనాల్ పరిశ్రమ పనులు మొదలు పెట్టొద్దన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



రాజేంద్రనగర్, నవంబరు15 (ప్రభాత ఉదయం): ఉప్పర్పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఆర్టీఏ కార్యాలయం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించనున్నందున కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని రాజేంద్రనగర్ విద్యుత్ ఏఈ దుర్గా ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంటల వరకు ఉప్పర్ పల్లి పాత ఆర్టీఏ కార్యాలయ పరిసరాలు, రెడ్డి బస్తీ, ఎల్లమ్మ గుడి, ఉప్పర్ పల్లి కోర్టు ప్రాంతం, పీఎస్ఆర్ లగ్జరీ హోమ్స్ ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు.

**శివరాంపల్లిలో..**

నేషనల్ పోలీస్ అకాడమీ విద్యుత్ సబ్ స్టేషన్ వరిధిలో శనివారం ఉదయం 10 గంటల నుంచి మద్యాహ్నం ఒంటి గంటల వరకు, మద్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు శివరాంపల్లి విద్యుత్ పీడర్ పరిది, హసన్ నగర్ విద్యుత్ పీడర్ పరిధిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందనని సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్ తెలిపారు. శివరాంపల్లి పాత బస్తీ, హసననగర్ ప్రాంతాలలో కరెంటు ఉండదన్నారు. ఈ అంతరాయాలకు విద్యుత్ వినియోగదారులు సహకరించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్

# కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేవి శ్రీరంగనీతులు.. చేసేవి దగుల్బాజీ పనులు

### మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్

### రేవంత్ రెడ్డి పదకొండున్నర నెలల "హనీమూన్" ముగిసింది

### ఏ మొహం పెట్టుకొని ఏడాది ఉత్సవాలు చేస్తారు..?

### కాంగ్రెస్ సర్కార్ అన్ని మంత్రి శాఖల విఫలం

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం) గత పదకొండున్నర నెలల కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన హనీమూన్ ముగిసిందని ఏడాది సంబరాలకు సిద్ధమవుతున్న వేళ ప్రజలకు ఏం మంచి చేశారని? ఏ మొహం పెట్టుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబరాలు జరుపుకుంటారని మాజీ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ రాజా వరప్రసాద్ (స్వామీ) ప్రశ్నించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని దేవి గ్రాండ్ హోటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.. గత పదకొండున్నర నెలల పాలన పూర్తి అయ్యిందని ఇందులో అన్ని ప్రభుత్వ శాఖలు మంత్రులు ఘోరంగా విఫలమయ్యారని అన్నారు. ముఖ్యమంత్రి తన వద్ద పెట్టుకున్న హోం శాఖ, విద్యాశాఖ తదితర ముఖ్యమైన శాఖలను ఆయన వద్ద పెట్టుకుని ఘోరంగా విఫలమయ్యారని చెప్పారు. ఇక వ్యవసాయ, రెవిన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖలు కూడా ఘోరంగా విఫలమయ్యాయని ప్రజలకు ఏం మంచి చేశారని ఏడాది సంబరాలకు సిద్ధం అవుతున్నారని తెలిపారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు గుర్తించిన రేవంత్ రెడ్డి వాటిని మరిచిపోయారని ప్రశ్నించారు. చెప్పేవి శ్రీరంగనీతులు చేసేవి దగుల్బాజీ పనులని ఘాటుగా విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో కడుపు రగిలిన ప్రజలు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే డబ్బులు ఇచ్చి చేస్తున్నారని అన్నారు. ప్రశ్నిస్తే స్థానిక నాయకులు ప్రశ్నిస్తున్న వారు పర్సనల్ క్యారెక్టర్ అనైజిలేషన్ చేస్తున్నారని పూర్తి దిగజారుడు రాజకీయాలకు పూనుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కరెంటు సమస్య పునరావృతమవుతుందని, అదేవిధంగా శాంతిభద్రతలు క్షీణించాయని రాబోవు రోజుల్లో ప్రజలు సీఎం రేవంత్ రెడ్డిని ప్రభుత్వాన్ని గల్లా పట్టి ప్రశ్నించే రోజులు మున్ముందు ఉన్నాయని హెచ్చరించారు. పేదోడి ఆక్రోశాన్ని రాజకీయంగా చూస్తే సర్వనాశనం అయ్యేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని హెచ్చరించారు. కొడంగల్ నియోజకవర్గంలో పేద ప్రజల భూములను లాక్కునేందుకు రేవంత్ రెడ్డి అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి ఏ హోదాలో అధికార లాంఛనాలతో తిరుగుతున్నారని ప్రశ్నించారు. కలెక్టర్ స్థాయి అధికారులు కూడా తిరుపతిరెడ్డికి వంగి సలాములు కొడుతున్నారని ఇదేం ప్రజాపాలనో అర్థం కావడం లేదని అన్నారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ గిరిజన నాయకుడు చందు నాయక్ పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ గేట్ వాల్ విరగడంతో భారీగా ఎగిసిపడుతున్న భగీరథ నీళ్లు

గద్వాల ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం)మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ కు ఉన్న గేట్ వాల్ విరగడంతో భారీగా నీళ్లు ఎగిసి పడుతున్నాయి. దీంతో వృధాగా రోడ్డుపై భగీరథ నీళ్లు పారుతున్నాయి. వివరాల్లోకి వెళ్లితే ధరూర్ మండలంలోని కోతుల గిద్ద గ్రామ స్టేజ్ రాయచూరు ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న మిషన్ భగీరథ మెయిన్ పైప్ లైన్ గేటు వాల్ ను శుక్రవారం బొలేరో వాహనం ఢీకొనడంతో గేట్ వాల్ విరిగింది. దీంతో త్రాగు నీరు వృధాగా ఎగిసిపడుతున్నాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానికులు మిషన్ భగీరథ గ్రిడ్ అధికారులకు సమాచారం అందించగా.. అధికారులు గేట్ వాల్ మరమ్మతులు చేపట్టారు.



మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి ఎగిసిపడుతున్న నీళ్లు



సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఫిర్యాదుదారుడుకి ఫోన్ అందజేస్తున్న ఎస్ఐ

# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత

గద్వాల జిల్లా ప్రతినిధి, నవంబర్ 15(ప్రభాత ఉదయం)ధరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన విజయలక్ష్మి, గోవింద్‌లు తమ మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడంతో ధరూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ సిస్టమ్ ద్వారా పోలీసులు శోధించి బాధితులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బాధితులకు ధరూర్ ఎస్ఐ అబ్దుల్ షుకూర్ సెల్‌ఫోన్లను స్వయంగా అందజేశారు. ఎవరైనా స్మార్ట్ ఫోన్లను పోగొట్టుకున్నట్లయితే తమకు ఫిర్యాదు చేయాలని ఎస్ఐ సూచించారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.